తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

ఆదివారం 16-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 56 వెల : 06 రూ

## ఇష్టమైన రంగాలలో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**- గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు చేసిన ఎఐ (ఆర్టిఫిషల్ ఇంటిలీజెన్స్) కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్ ఎం. మను చౌదరి**





సిద్ధిపేట పవర్: ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 లో ప్రారంభించిన FLN (ఫౌండేషన్ లిటరసీ న్యూమారసి) ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థుల గణిత, తెలుగు అభ్యసన సామర్థ్యం పెంచేందుకు కృషి జరుగుతుంది. దానిలో భాగంగా ఎఐ ఆర్టీఫీసీయల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లాలో 31 స్కూల్ ల్లను ఎంపిక చేయడం జరిగింది. వీటిలో ఈ రోజు 29 పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. 30 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా టాయిలెట్స్, అదనపు తరగతులు, కంపౌండ్ వాల్స్ తదితర నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అందుకు ఇప్పటివరకు 19 కోట్ల రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలకు పెండింగ్లో ఉన్న 5 లక్షల రూపాయల నిధులను వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు విడుదల చేస్తామని తెలిపారు. భాష పై పట్టుంటే విజయం సాధిస్తారని భాషలను సంపూర్ణంగా నేర్చుకొంటె భావవ్యక్తీకరణ ఫర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. అవతలి వారి గురించి ఆలోచించకుండా మనం చేసే పనిపై పూర్తిగా దృష్టి పెడితే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన గురించి కష్టపడితే విజయం సాధ్యమని కష్టపడి కాన్ఫిడెంట్స్ గా కష్టపడితే సివిల్స్ లో ఐనా సులభంగా విజయం సాధించవచ్చు అన్నారు. 10 వతరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టును చదవడంతో పాటు హార్డ్ సబ్జెక్ట్ పై ఫోకస్ పెట్టితే 100 విజయం అసాధ్యమన్నారు. ఇష్టమైన రంగాలలో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, వర్తా పత్రికలను చదువడం అలవాటుచేసుకోవాలని, ఈ పాఠశాలకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా ఒక తెలుగు మరియు ఒక ఇంగ్లీష్ న్యూస్ పేపర్ వేయిస్తానని విద్యార్థుల ప్రతిరోజు న్యూస్ రీడింగ్ చేయాలని అన్నారు. పేరెంట్స్ టీచర్స్ తో తరచూ సమసిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చించాలని, విద్యార్థుల స్టేజ్ ఫియర్ పోయేలా ప్రతీ రోజు ఒక విద్యార్తితో స్టేజ్ పైన సొంతంగా ఒక విషయం పై మాట్లాడించాలని, స్కూల్ లో నేర్పిన విలువలు జీవతంతం పాటిస్తారు కాబట్టి విలువలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ, 5 కంప్యూటర్ లను వెంటనే శాంక్షన్ చేస్తానన్నారు. బస్ సదుపాయం, సైన్స్ రూం, అదనపు క్లాస్ రూం విద్యార్థుల సంఖ్య పెరిగితే కట్టిస్తానని, పేరెంట్స్ పిల్లను తప్పక ప్రభుత్వ స్కూల్ కి పంపాలని, ఇప్పుడు ఇక్కడ ప్రైమరీ మరియు జెడ్పీ స్కూల్లో విద్యార్థుల సంఖ్యను 210 నుండి 400 వరకు పంపితే అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎఎస్ఓ భాస్కర్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కట్టుకున్న భర్తనే కాలయముడు

**- ప్రేమికుల రోజునే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను కడతేర్చిన కర్కోటకుడు**




సిద్ధిపేట పవర్:- వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. ఆమె తన తల్లిదండ్రుల సైతం లెక్కచేయకుండా ప్రేమికుడిని పెళ్లి చేసుకొని పెళ్లి తర్వాత కలలుగన్న జీవితం. పెడియాసలు అయ్యాయి. ప్రేమించి కడదాక తోడుంటా అని చెప్పిన భర్తనే భార్యను చంపి సంపులో పడేసిన ఘటన సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన బొలరాం హరిజన్ బీహార్ కు చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరిట వివాహం చేసుకొని పెద్దలకు తెలియకుండా సిద్దిపేట దక్కల కాలనీలో రూమ్ కిరాయి తీసుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా ప్రతిరోజు భర్త హరిజన్ మద్యం తాగి వచ్చి భార్యను కొట్టేవాడు. ఈ క్రమంలో గత నెల ఫిబ్రవరి 14న రోజులాగే తాగి వచ్చిన హరిజన్ భార్యతో గొడవపడి కోపంలో ఆమె తలను గోడకేసి గుద్దడంతో పాటు గొంతు పిసకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో ఏమి చేయాలో తెలియక అక్కడే ఉన్న మేర సంఘము భవనం సంపులో భార్య మృతదేహాన్ని పడవేసి మూత పెట్టి బీహార్ కు పారిపోయాడు. మార్చి ఒకటో తేదీన వీర సంఘం భవనం గుర్తుతెలియని మహిళ శుభం ఉ ందని సంగం అధ్యక్షుడు గంగాపురం కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించాడు. కాగా బీహార్ కు పారిపోయిన నిందితుడు హరిజన్ సామాగ్రి తీసుకెళ్ళేందుకు సిద్దిపేట రూమ్ వద్దకు రాగా అతన్ని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా భార్యని చంపినట్లు నేరం ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు అతన్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు.



## కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే



తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు. కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల ఫ్యూచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.

## మరోసారి నేనే ముఖ్యమంత్రి అవుతాను



- మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారన్న రేవంత్ రెడ్డి
- రెండోసారి మా మీద నమ్మకంతో ఓటు వేస్తారన్న ముఖ్యమంత్రి
- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతామని వెల్లడి

(మిగతా 2 వ పే.లో)

## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించండి..



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా స్పీకర్ గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ సెషన్ మొత్తానికి ఆయనను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈరోజు సభ ప్రారంభమైన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు. మిమ్మల్ని అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు.స్పీకర్ ఎన్నిక సందర్భంగా మీకు బీఆర్ఎస్ పూర్తి మద్దతును ప్రకటించిందని హరీశ్ చెప్పారు. స్పీకర్ పట్ల గౌరవంగా వ్యవహరించాలని తమకు తమ పార్టీ అధినేత కేసీఆర్ చెపుతుంటారని తెలిపారు. తమ సభ్యులందరికీ మీపై ఎంతో గౌరవం ఉందని చెప్పారు. జగదీశ్ రెడ్డి మీ గురించి ఏకవచనంతో మాట్లాడలేదని చెప్పారు. సభలో ఉంటే జగదీశ్ రెడ్డి మాట్లాడేవారని. కానీ సస్పెన్షన్ కారణంగా ఆయన సభకు రాలేకపోయారని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని కోరారు. సభలో జగదీశ్ రెడ్డికి మాట్లాడే అవకాశం కల్పించాలని విన్నవించారు.

# మరోసారి నేనే ముఖ్యమంత్రి అవుతాను

తాను మరోసారి ముఖ్యమంత్రిని అవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శాసనమండలి వాయిదాపడిన అనంతరం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణ ప్రజలు మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారని, రెండోసారి మా మీద నమ్మకంతో ఓటేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల నమ్మకాలను నిలబెట్టుకోవడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతామని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని ఆయన వెల్లడించారు. పనిని నమ్ముకొని తాము ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తమకు స్టేచర్ కంటే స్టేట్ ఫ్యూచర్ ముఖ్యమని స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని పునరుద్ఘాటించారు. హామీ ఇచ్చినట్లుగా కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని, వారు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు కాంగ్రెస్ పార్టీకే వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలను త్వరలో చెల్లిస్తామని చెప్పారు. ఆదాయాన్ని పెంచి పేదలకు పంచడమే తమ విధానమని అన్నారు.

# 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు

- ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలన్న సీతక్క
- సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు
- సోషల్ మీడియాకు హద్దు ఉండాలన్న సీతక్క



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదని మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆమె అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం, బాడీ షేమింగ్ చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు చేసిన పోస్టులతో తానూ ఇబ్బందిపడ్డానని అన్నారు. తనపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యాన్ని కోల్పోయానని అన్నారు. నిజాయతీగా పని చేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు హద్దు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని విమర్శించారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని బీఆర్ఎస్ నమ్ముతున్నట్లుగా ఉందని ఆమె అన్నారు. సోషల్ మీడియాలో బీజేపీ, బీఆర్ఎస్ అన్నదమ్ములని ఎద్దేవా చేశారు.

# ప్రధాని ముఖ్యమంత్రులకు పెద్దన్న

- ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముంటుందన్న రేవంత్ రెడ్డి
- ఢిల్లీ పర్యటన పేరుతో దుబారా చేయడం లేదని విమర్శ
- కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీని కలిశానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోదీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకువెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌ను నాశనం చేశారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. నగరంలోని అపార్టుమెంట్లకు తగిన డ్రైనేజీ వ్యవస్థ లేదని ఆయన అన్నారు. చెరువులను, కుంటలను పునరుద్ధరించాలని తాము ప్రయత్నిస్తుంటే అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా నగరాన్ని నిర్మించాలని చూస్తే అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు.

# గవర్నర్ ప్రసంగాన్ని బిఆర్ఎస్ హేళన చేసింది



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్? సమావేశాలు కొనసాగుతున్నాయి. గవర్నర్? ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అని.. గాంధీ భవన్ లో మాట్లాడినట్టు ఉంది అని బీఆర్ఎస్ వాళ్ళు గవర్నర్ ప్రసంగంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై రేవంత్ మాట్లాడుతూ.. పదేళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఇలా మాట్లాడుతారా..? అజ్ఞానమే.. తన విజ్ఞానం అనుకుంటున్నారు అని బీఆర్ఎస్ ను ఎద్దేవా చేశారు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ నిర్ణయాలకు అనుగుణంగానే గవర్నర్ ప్రసంగం ఉంటుంది. మంత్రివర్గం ఆమోదం తెలిపిన స్పీచ్ నే గవర్నర్ ప్రసంగిస్తారని సీఎం తెలి పారు. రాష్ట్రపతి ప్రసంగం కూడా కేంద్ర కేబినెట్ ఆమో దించిన స్పీచ్ మాత్రమే చదువుతారని గుర్తుచేశారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మేము మేనిఫెస్టో ఇచ్చాము. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వచ్చాం. మా పార్టీ నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి. మా ప్రభుత్వ విధానాన్నే గవర్నర్ చెప్తారు. ఈ మాత్రం అవగాహన లేని వాళ్ళు పదేళ్ళు మంత్రులుగా చేసినం అని చెప్పుకోవడాని కి అనర్హులు అంటూ సీఎం రేవంత్ చురకలంటించారు. బీఆర్ఎస్ వాళ్లకు గవర్నర్ అన్నా.. మహిళలు అన్నా గౌరవం లేదు అని మండి పడ్డారు. బీఆర్ఎస్ చేసిన తప్పులు మా ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. అబద్ధాల ప్రతిపాదన మీద కాదు.. వాస్తవాల మీద ప్రభుత్వం నడపాలని చూస్తున్నాం అని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఎన్నికలు వచ్చినప్పుడే అకౌంట్ లో రైతు బంధు డబ్బులు వేసేవారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. కోకపేట భూములు అమ్మి 2023 లో అసలు రైతు బంధు వేయలేదు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు బంధు మేము వేశామని సీఎం రేవంత్ తెలిపారు.

# బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం

- ఎమ్మెల్యేలకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచన
- ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచన



తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశమైన కేంద్ర మంత్రి, శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో, ఏడాదిన్నర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచించారు. సభలో మాట్లాడేటప్పుడు భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకోవాలని అన్నారు. ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్లాన్ చేసుకొని, అసెంబ్లీలో మాట్లాడే విధంగా సిద్ధం కావాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీశారు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి
- కేసీఆర్ పద్నాలుగేళ్ల పోరాటం చేసి తెలంగాణ సాధించారన్న ప్రశాంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి జుగుప్సాకరంగా మాట్లాడారని ఆగ్రహం
- కేసీఆర్ మీద అక్కసుతో ఛాంబర్ కూడా కేటాయించలేదని ఆరోపణ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుగుప్సాకరంగా మాట్లాడి తెలంగాణ పరువు తీశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ పద్నాలుగేళ్ల పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, పదేళ్ళ ముఖ్యమంత్రిగా పని చేసి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం పరువు తీస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మీద అక్కసుతో ఆయనకు ఛాంబర్ కూడా కేటాయించలేదని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు సూచించిన వారికి పీఏసీ ఛైర్మన్ పదవిని ఇవ్వాలని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనవాయతీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతను సంప్రదించకుండానే పీఏసీ ఛైర్మన్‌ను నియమించారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో, ప్రతిపక్ష నేతకూ అంతే ప్రాధాన్యత ఉంటుంది వ్యాఖ్యానించారు.